జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం, మార్చి 14, 2024 | పేజీలు 10

# భూ సేకరణ పనులు త్వరగా చేపట్టాలి



## జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి) : భూ సేకరణ పనులు త్వరిత గతిన చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి నెంబర్ 63, రాష్ట్ర రహదారి 563 నిర్మాణ పనులకు భూసేకరణ పనులు నిర్దిష్ట సమయానికి సేకరణ జరగాలని సంబందిత మండల అధికారులను మిగతా 10లో..

# ఖని లో 350 పడకల ఆసుపత్రి



శంఖు స్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

ఎంత పెద్ద రోగానికైనా గోదావరిఖనిలో చికిత్స

గోదావరిఖని, మార్చి 13 (ప్రజా జ్యోతి): రామగుండంలో అధునాతన సౌకర్యాలతో ఆస్పత్రి నూతనంగా ఏర్పాటు కానుంది.గోదావరి ఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 350 పడకల మరో ఆసుపత్రి నిర్మాణానికి ఐటి అండ్ ఇండస్ట్రీస్,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలసి భూమి పూజ చేసి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగతా 2లో..

# కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- ప్రతి తెలంగాణ పౌరునీ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన
- నిరుపేద ఆటో కార్మికులందరికీ ఇండ్ల స్థలాల కేటాయింపు
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ గ్యారెంటీ పథకాల అమలు
- త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
- రామగుండంలో 355 అదనపు పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన మంత్రి

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి),మార్చి - 13: రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగుండం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సింగరేణి నిధులు 142 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించే 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ మిగతా 2లో..



# మైనర్ల డ్రైవింగ్‌పై చర్యలేవి

మైనర్లకు వాహనాలు ఇస్తు ప్రోత్సాహిస్తున్న తల్లి దండ్రులపై చర్య లేవి ..

వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు పెట్టకపోవడం గమనార్హం..

మండల వ్యాప్తంగా మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ కరువు...

మల్లాపూర్ మార్చ్ 13 ప్రజా జ్యోతి: మల్లాపూర్ మండల వ్యాప్తంగా మైనర్ల డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ లేదని పలువురు ఆరోపణలు ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. వాహన యజమానులు అలాగే తల్లి దండ్రులు ప్రోత్సహిస్తూ వాహనాలు ఇస్తున్నప్పటికీ వారి పైన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే చెప్పొచ్చు. తల్లిదండ్రులు,వాహన యజమానులు మైనర్ పిల్లలకు వాహనం ఇవ్వకుండ ఉండేందుకు, వాహనం ఇస్తే వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై మండలంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాల్సిన అధికారులు పట్టి పట్టనట్లు ఉండడంతో మైనర్ల డ్రైవింగ్ కి అడ్డు అదుపు లేకుండా పోయింది. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తు చట్టప్రకారం మిగతా 10లో..



# కాంగ్రెస్ లో చేరిన ఎంపీటీసీ మంజుల-రవీందర్ రెడ్డి

## ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించాలనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుదవారం వేములవాడ పట్టణంలో కోనరావుపేట మండలం కొండాపూర్ వెంకట్రావుపేట ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్ రెడ్డి, వెంకట్రావుపేట బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి నరసింహారెడ్డి, మాజీ వార్డు సభ్యులు చెరుకుపల్లి సుజాత భీమ్ రెడ్డిలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మిగతా 10లో..

# 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రత్యేక తరగతులకు విద్యార్థులు తప్పని సరిగా హాజరయ్యేలా చూడాలి
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- గోదావరిఖనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి -13: రాబోయే 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోదావరిఖనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో పదవ తరగతి మిగతా 10లో..

# ఖని లో 350 పడకల ఆసుపత్రి

మొదటిపేజీ తరువాయి..

రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అవిశ్రాంత కృషి చేస్తున్నారన్నారు. రామగుండం ప్రాంతానికి రావాల్సిన నిధుల విషయంలో పట్టు వదలని విక్రమార్కుడిలా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. ఈ హాస్పిటల్ నిర్మాణం అనుమతుల కోసం అటు ప్రభుత్వ శాఖను గాని ఇటు సంబంధిత అధికారులను గాని పూర్తిస్థాయిలో అనుమతులు లభించేలా అన్ని విధాలుగా అనుమతులు పొంది తప్పకుండా ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేయాలని పట్టుబట్టి తనను ఇక్కడికి రప్పించిన నిబద్ధతగల వ్యక్తి అన్నారు. త్వరలోనే హైదరాబాద్ తరహాలో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు శాయ శక్తుల కృషి చేస్తున్నాడని ఇక్కడ ఆర్ఎఫ్సిఎల్ లో, ఎన్టిపిసి లో,సింగరేణిలో 80 శాతం స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు అందేలా త్వరలోనే కార్యచరణ రూపొందించబోతున్నామని చెప్పారు. ఇక్కడ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా చిన్న, మధ్య,సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇప్పటికే ఈ హాస్పిటల్ నిర్మాణం ఎప్పుడో పూర్తి కావాలని, గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల నిధులను మళ్లించి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం కొనసాగించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విషం కక్కుతున్నారని మండిపడ్డారు.యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఉన్నన్ని రోజులు బిఆర్ఎస్ కాదు కదా ఎవరు కూడా అభివృద్ధిని అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.

**అధునాతన వైద్యం అందించడమే నా లక్ష్యం**
**రామగుండం ఎమ్మెల్యే**

రామగుండం నియోజకవర్గం లోని ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారు వైద్య చికిత్స కోసం వ్యవ ప్రయాసల కోర్చి వారి ఆస్తులను అమ్ముకొని హైదరాబాదుకు లో చికిత్స చేసుకున్న చూసిన సందర్భాలెన్నో చూసానని చెప్పారు. దీంతో ఇక్కడి ప్రాంత ప్రజలు వైద్య సదుపాయం కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా వైద్య సదుపాయాన్ని ఇక్కడే అందించాలన్న ఉన్నతమైన ఆలోచనతో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రామగుండానికి జెన్కో పవర్ ప్లాంట్ విస్తరణతో పాటు అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు తన లక్ష్యం అని స్పష్టం చేశారు.

**ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాలు.....**
**మెడికల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ హిమబిందు**

350 పడకల 5 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణం అధునాతన వైద్య సదుపాయలతో నిర్మాణం కాబోతున్నదని ఎంఆర్ఐ, సీటి స్కాన్ లాంటి రిపోర్టుల కోసం కరీంనగర్ హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం భవిష్యత్తులో ఉండబోదన్నారు. అన్ని అధునాతన సౌకర్యాలు ఇక్కడ ఏర్పడబోతున్నాయని ఇప్పటికే ఎన్నో వందల మందికి వైద్య సదుపాయాలు అందిస్తున్నామని, పెండింగ్ లో ఉన్న యూరాలజీ, నెఫ్రాలజీ పలు శాఖలకు సంబంధించిన వైద్య అధికారులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న సంబంధిత వైద్య అధికారులను నియమిస్తే అన్ని రకాల వైద్య సదుపాయాలు గోదావరిఖనిలోనే ఏర్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ , రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు , సింగరేణి అధికారులు,మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్జీవన్ జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జి టు జి ఎం సూర్యనారాయణ కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు, ప్రముఖ నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, సిబ్బంది, మెడికో విద్యార్థులు పాల్గొన్నారు.







# కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

ఎం. శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 142 కోట్ల అంచనా వ్యయంతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ రోజు ప్రజాప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా ఈ భవన నిర్మాణాన్ని సకాలంలో నిర్మిస్తామని అన్నారు. రామగుండం ప్రాంతంలో మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను సైతం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలలో మన తెలంగాణ విద్య, వైద్యం రంగంలో అగ్రభాగాన ఉండేవిధంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, భావితరాలకు మానవ వనరులను అందించే విద్యను గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసాయని అన్నారు. ప్రతి తెలంగాణ పౌరుడీ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో దాదాపు 2000 మంది లబ్ధిదారులు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ప్రాథమిక వైద్యం అందించే దిశగా కార్పొరేషన్ లో అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్.ఎం.పి వైద్యులకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. వైద్య విద్యార్థులు ఎంబిబిఎస్ తో ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని, స్పెషలైజేషన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు బోధన అందించే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, దానికి అవసరమైన మేర నిధులు సమకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మెషిన్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. దేశంలోని ఎయిమ్స్ మొదలగు ప్రముఖ వైద్య కళాశాల స్థాయిలో మన ప్రభుత్వ వైద్య కళాశాలలో సైతం విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో గ్యారంటీ పథకాల అమలు ప్రారంభించామని, 23 కోట్ల జీరో టికెట్స్ ఉచిత బస్సు ప్రయాణం క్రింద అందించామని అన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని జిల్లా కలెక్టర్ స్వతహాగా బస్సులో ప్రయాణించి పరిశీలించారని అన్నారు. మార్చి నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకం ప్రారంభించామని, తెల్ల రేషన్ కార్డు దారులందరికీ జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కార్యక్రమం ప్రారంభించామని, 24 గంటల వ్యవధిలో గ్యాస్ సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేరుస్తున్నామని అన్నారు.ఇండ్లు లేని నిరు పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించా మని, రామగుండం ప్రాంతంలో నిరుపేద ఆటో కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల గురించి సింగరేణి ఉంది అనే భావన వచ్చే విధంగా పనిచేయాలని , గోదావరిఖని పట్టణంలోని రోడ్లు డ్రైనేజీల అభివృద్ధి పై దృష్టి సారించాలని, సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ లో స్థానిక యువతకు 80 శాతం మేర ఉపాధి కల్పించడంలో సింగరేణి సంస్థ సహకరించాలని ఆయన సూచించారు. ఆర్.ఎఫ్.సి.ఎల్, ఎన్టిపిసి సంస్థలు సైతం స్థానిక యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రామగుండం ప్రాంతంలోని యువతకు పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్యత కల్పించే శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ముందుగా పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ మంజూరు చేసామని, రామగుండం ఎమ్మెల్యే చోరవతో నైపుణ్య కేంద్రం త్వరలో ఏర్పాటు రామగుండంలో జరుగుతుందని అన్నారు. రామగుండంలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ వంటి పరిశ్రమల అనుసంధానం చేసే విధంగా చిన్న సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. జిల్లాలో సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళలకు అందించే రుణాలతో వారు ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, బహుళ జాతి కంపెనీలతో పోటీపడే విధంగా మహిళా సంఘాలు రాణించాలని మంత్రి ఆకాంక్షించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఉన్న పాఠశాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించే కార్యక్రమం అమ్మ కార్యక్రమం క్రింద చేపడుతున్నామని అన్నారు. గతంలో మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పామని, ప్రస్తుతం మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 142 కోట్ల సింగరేణి నిధులతో 5 అంతస్థులలో 355 పడకలతో ఆధునిక ఆసుపత్రి భవనంని నిర్మించి వైద్య కళాశాలకు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సదుపాయాలను రామగుండంలో అందే విధంగా ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో అధికార యంత్రాంగం మంత్రిగారి ఆదేశాల మేరకు విద్య, వైద్య , వ్యవసాయంపై అధిక శ్రద్ధ చూపిస్తుందని, ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 20 గ్రామాలలో రీడింగ్ భవనాలు నిర్మించడం వల్ల పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దాదాపు 2 వేల మంది యువకులు లబ్ధి పొందుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి నుంచి జిల్లా ఆసుపత్రి, రామగుండం మెడికల్ కళాశాల వరకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉన్న సదుపాయాలను మంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రామగుండం ఆస్పత్రికి ఆర్వో ప్లాంట్ , సిటి స్కాన్ మంజూరు చేశారని తెలిపారు. రామగుండం వైద్య కళాశాల ఆసుపత్రికి సిటీ స్కాన్ వచ్చిందని, త్వరలోనే వాటి సేవలు ప్రారంభిస్తామని, వైద్య కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 అదనపు పడకల ఆసుపత్రి భవనాన్ని సైతం నిర్దేశిత 15 నెలల కాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని తాము చేసిన పోరాటాలు, ఒత్తడి ఫలితంగా గత ప్రభుత్వం సింగరేణి సంస్థ ద్వారా రామగుండంలో వైద్య కళాశాల పనులు చేపట్టిందని అన్నారు. రామగుండంలోని వైద్య కళాశాలకు అధునాతన ఆసుపత్రి ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చోరవ తీసుకుని 142 కోట్లతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం మంజూరు చేయడం జరిగిందని, దీనికి మరిన్ని నిధులు మంజూరు చేసి సూపర్ స్పెషాలిటీ వసతులు సైతం ఇక్కడి ప్రజలకు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మంచి వైద్య సదుపాయాలు అందాలనే ఉద్దేశంతో రామగుండం ఆసుపత్రికి నర్సులను ప్రభుత్వం కేటాయించిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని సైతం ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో రూపోందించిన మంత్రి శ్రీధర్ బాబు, వాటి అమలు లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభించామని అన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి సైతం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో మున్సిపల్ కార్పొరేషన్ గా రామగుండం ఏర్పాటు చేసిన ఘనత శ్రీధర్ బాబుకే దక్కుతుందని అన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంత్రి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు, అదేవిధంగా గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం 30 కోట్ల నిధులను మంజూరు చేశారని, స్కిల్ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయని తెలిపారు. రామగుండం ఎత్తిపోతల పథకం చివరి పనులు పూర్తిచేస్తే 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని , అదేవిధంగా పాలకుర్తి ఎత్తిపోతల పథకాన్ని సైతం ప్రభుత్వం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, సింగరేణి ఆర్ జి ఎం 1 జీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## గన్నేరువరం నూతన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ నాయకులు

గన్నేరువరం మార్చి 13 (ప్రజా జ్యోతి) : ఇటీవలే గన్నేరువరం నూతన ఎస్ ఐ గా తాండ్ర నరేష్ బాధ్యత లు చేపట్టినందుకు గాను బుధవారం ఎస్ ఐ ని, జె ఏ సి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, కార్యదర్శి గుండేటి వెంకటేష్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణలను పరిశీలించిన వ్యవసాయ అదికారి



మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చి 13 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బా, ఎడ్డండి, ఇబ్రహీంపట్నం గ్రామలలో ఎరువుల దుకాణలను ఇబ్రహీంపట్నం వ్యవసాయ అదికారి దీపిక బుధవారం పరిశీలించారు.ఈసందర్భంగా అమె మాట్లాడుతూ విక్రయారులకు ఎరువుల కోనుగోలు చేస్తె రశీదు ఇవ్వాలని ,స్టాక్ వివరాలు భోర్డు పైన ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఐ ఎస్ ఐ లైసెన్స్ లేకుండా నిర్వహించే వాటర్ ప్లాంట్లను సీజ్ చేయడం జరుగుతుంది : మున్సిపల్ అధికారులు



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 13 ( ప్రజా జ్యోతి) :ఐ ఎస్ ఐ మార్క్ లైసెన్స్ లేకుండా నిర్వహించే వాటర్ ప్లాంట్లను సీజ్ చేయడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు తెలియజేశారు బుధవారం మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆదేశాలతో ఇన్చార్జ్ సారిటరి ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో మెట్ పల్లి లోని పలు వాటర్ ప్లాంట్ లను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐ ఎస్ ఐ లైసెన్స్ లేకుండా నిర్వహించే వాటర్ ప్లాంట్ లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కచ్చితంగా ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న లైసెన్స్ తీసుకొని వాటర్ ప్లాంట్ నడపాలని తెలిపారు . నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వాటర్ అమ్మినచో కఠిన చర్యలు తప్పవన్నారు. వాటర్ ప్లాంటులను పరిశీలించగా ఒక్కరికే ఐ ఎస్ ఐ లైసెన్స్ ఉన్నాదని మిగతా వారికి ఎవరికి ఐఎస్ఐ మార్క్కు లైసెన్స్ లేదని పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ లైసెన్స్ లేని వారు లైసెన్స్ తీసుకోవాలని లేనిచో వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ , నాయక్, నిజాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ డైరెక్టర్ గారు...

### ఓపెన్ స్కూల్ ప్రవేశ ఫీజ్ పరీక్ష తో పాటు పరీక్ష ఫీజులు మరో నాలుగు రోజులు గడువు పెంచి విద్యార్థులను ఆదుకోండి సారూ

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : ఓపెన్ స్కూల్ ప్రవేశ ఫీజులతోపాటు పరీక్ష ఫీజులు మరో నాలుగు రోజులు గడువు పెంచాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పలు పాఠశాలకు చెందిన అధ్యాపకులు వారి మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పిల్లలకు చాలాసార్లు గడువు ఇచ్చినప్పటికి అడ్మిషన్లు చేసుకునేటప్పుడు ప్రవేశ పరీక్ష ఫీజు కట్టేటప్పుడు ఓటిపిలు వచ్చాయి. కానీ సర్వర్లు పనిచేయక పరీక్ష ఫీజులు సర్వర్లు తీసుకోలేకపోయాయి. ఇదిలా ఉంటే ప్రవేశ ఫీజును సర్వాళ్లు తీసుకుంటే, కొందరికి పరీక్ష ఫీజులు తీసుకున్నప్పటికీ మరికొందరికి ప్రవేశ ఫీజులు తీసుకోలేవు దీంతో విద్యార్థులు అయోమయంలో పడ్డారు. అంతలోనే పరీక్ష ఫీజు గడువు అయిపోయింది. ఓపెన్ స్కూల్ డైరెక్టర్, ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్లు సారద్యంలో సమ్మతించి విద్యార్థులకు మరో నాలుగు



రోజులు ప్రవేశ ఫీజు తో పాటు పరీక్ష ఫీజుల గడువు పెంచి విద్యార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విద్యార్థినుల, విద్యార్థుల తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రవేశా ఫీజు, పరీక్ష ఫీజు సర్వర్లు తీసుకోకపోవడంతో విద్యార్థిని, విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మరో సంవత్సరం పాటు కాలయాపన జరుగుతుందన్నారు.ఇందుకు గాను విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు. ఓపెన్ స్కూల్ డైరెక్టర్, ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ మానవ దృక్పథంతో ఆలోచించి మరో నాలుగు రోజులు ప్రవేశ పరీక్ష ఫీజుతోపాటు, పరీక్ష ఫీజును గడువు ఇచ్చినట్లయితే విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన వారవుతారని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. ఓపెన్ స్కూల్అధికారులనుతల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే సర్పంచుల ఎన్నికలకు పోటీ చేసే సర్పంచుల అభ్యర్థులకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఇట్టి విషయాన్ని గమనించి ఓపెన్ స్కూల్ అధికారులు నాలుగు రోజులు గడువు పెంచి ఆదుకోవాలని కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు కాస సంజీవ్ కుమార్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులు అందరి తరపున గత 15 సంవత్సరాల మున్నురు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ను కాపులకు అందించి సహకారం చేశారని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజుల ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చినందుకు మున్నూరు కాపు సంఘ పక్షాన జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాసా సంజీవ్ కుమార్ బుధవారం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వము అనౌన్స్ చేసినందుకు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు,కొండ సురేఖ మురళి పటేల్ కు, రాష్ట్ర సహచర మంత్రివర్యులు అందరికీ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.



## సజ్జ పంటలో సంరక్షణ చర్యలు చేపట్టాలి

మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చి 13 ( ప్రజా జ్యోతి) :జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యమాపూర్ గ్రామంలో వ్యవసాయ అదికారి దీపిక బుధవారం సజ్జ పంటల ను పరిశీలించారు ఈసందర్భంగా పంట సంరక్షణ పద్దతులను రైతులకు వివరించారు.ప్రస్థుత పరిస్థితులలో సజ్జ పంట 15-20 రోజుల వ్యవధిలో ఉందని ,ప్రస్తుతం పంటకు మొగిపురుగు కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని. దీని నివారణకు ఇనూమెకిన్ బెంజుయేటి 0.3 గ్రాములు / ఒక లీటర్ నీటికి మరియు వేపనూనె 5 మి.లీ. ఒక లీటర్నీటికి కలిపి పిచికారి చేసుకోవలె నన్నారు. కత్తె శ్రీవ్రత అధికంగా ఉన్నట్లయితే క్లోరాంత్రానిలిప్రోల్ 60 మి.లీ. ఒక ఎకరాకు, స్పినటోరమ్ 100 మీ. ఆ. ఒక ఎకరాకు పిచికారి చేసుకోవలని సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎఇఓ రవళి, నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



మెట్ పల్లి ప్రతినిధి మార్చి 13 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జీరో బిల్లు కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగము చేసుకోవాలని, ఎవరికైనా సాంకేతిక లోపంతో జీరో బిల్లు రాకపోతే తమ దృష్టికి తెస్తె సంబంధిత అదికారుల తో తమకు జిరో బిల్లు వర్తించేల చుస్తామని హమి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విధ్యుత్ లైన్ మెన్ కోళిపాక రాజు,మీటర్ రిడింగ్ సిబ్బంది కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల సేవదల్ అధ్యక్షుడు నాంపెల్లి వెంకటాద్రి, నాయకులు గుమ్మల రమేష్, బుర్రి ముత్యం, గుమ్మల నరేష్,బస సోమన్న,తరి రామనుజం,మాట్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు సంఘ భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



మెట్ పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : శ్రీ గురుదత్త బ్రాహ్మణ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మెట్ పల్లి పట్టణం లోని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కీ కలిసి బ్రాహ్మణ సంఘం అధ్వర్యంలో సంఘ భవన నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ త్వరగా బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని వేదమంత్ర ఆశీర్వచనములతో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నారంభట్ల హరిప్రసాద్ శర్మ, సంఘ ముఖ్య కార్యదర్శి మేడిపల్లి మోహన కృష్ణ శర్మ ,ఉపాధ్యక్షులు దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్ శర్మ, కోశాధికారి మునుగోటి రవికుమార్ శర్మ సంఘ సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేసిన ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : ప్రజా పాలనలో భాగంగా మొదటి విడతలో 4 లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు 22,500 కోట్లు విడుదలకు తెలంగాణ కేబినెట్ నిర్ణయించడంతోపాటు ప్రతి నియోజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంపై మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు ఆయన బుధవారం మెట్ పల్లిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో అనేక అవకతవకలు జరిగాయని, అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్ముకున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం జరిగే విధంగా అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేస్తారని తెలిపారు. కెసిఆర్ హయాంలో ఎంతోమంది సామాన్య ప్రజలు తెల్ల రేషన్ కార్డులు మంజూరు కాలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు తెల్ల రేషన్ కార్డు పొందేలా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కోసం కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే గాక ఆర్థికంగా వెనుకబడిన ఈ బీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటుతో ప్రధానమైన కులాలతోపాటు, ఎన్నో ఉపకులాలు లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) నాలుగు నెలలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు చిత్రపటమునకు పాలాభిషేకం చేసి అనంతరం మిఠాయి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి రాజేశం, తాటిపల్లి సతీష్ బాబు, సింగిల్ విండో డైరెక్టర్ తాటి పెల్లి రమేష్ బాబు, భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, సంఘ నాయకులు కేశెట్టి విద్యాసాగర్, లింగమూర్తి, నాగభూషణం, లక్ష్మణ్ కుమార్, రాజేంద్రము, గంప రాజశేఖర్, శ్రీనివాసు, పాత తిరుపతయ్య, శ్రీనివాసు, జనార్ధన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంద్రనగర్‌అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : ప్రతి అంగన్వాడి కేంద్రంలో మార్చి 9 నుండి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమము నిర్వహించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ తిరుమల దేవి ఆదేశానుసారం బుధవారం మెట్ పల్లి పట్టణంలో ఇంద్రనగర్ మూడో వార్డు అంగన్వాడి కేంద్రంలో బర్ల మాధురికి శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆయా పద్మ, తల్లులు భూరమ్ నవత, హరిప్రియ, లహరి, సృజన, రాణి,దాసరిస్వప్న, అనసూయ, పిల్లలు దివ్య, కళ్యాణి, సహస్ర, వాసు, విశ్వక్ , పాల్గొన్నారు..

## విద్యాభ్యాసం అంగన్వాడి కేంద్రంలోనే ప్రారంభం కావాలి

**సూపర్వైజర్ హేమలత**



కోరుట్ల మార్చ్ 13 ప్రజాజ్యోతి: విద్యార్థుల విద్యాభ్యాసం అంగన్వాడి కేంద్రాలలోనే ప్రారంభం అవ్వాలని కోరుట్ల పట్టణ అంగన్వాడీ సెక్టార్ వన్ సూపర్వైజర్ హేమలత అన్నారు. బుధవారం పట్టణంలోని భీముని దుబ్బ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. పిల్లల విద్యాభ్యాసం ప్రశాంత వాతావరణంలో ప్రారంభం అవ్వాలని ఆటపాటలతో విద్య పట్ల ఆకర్షితుల విద్యను నేర్పాలని ఆవేశ సూచించారు. అదేవిధంగా విద్యతోపాటు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందజేయబడుతుందని చిన్నతనంలో పిల్లలకు కావాల్సిన పోషకాహారం అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అన్నం లక్ష్మి , కల్వకోట ప్రేమలత, హిమగిరి, ప్రసన్న, చింత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు నుండి పోటీ చేస్తా

**ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వాసర్ల నతనియల్**



సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) స్థానికుడైన తాను రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్ని వర్గాల ప్రజలు మేధావులు విద్యావేత్తలు స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు మహిళలు యువకులు, విద్యార్థులు ఆదరించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పిహెచ్డి స్కాలర్ వాసర్ల నతానియల్ కోరారు బుధవారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ నతనియల్ మాట్లాడుతూ తాను పెద్దపల్లి నియోజకవర్గం కొలనూరు గ్రామస్తుడను సుల్తానాబాద్ లో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం చేసి పేద కుటుంబం నుండి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్గా ఎదిగిన తాను పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో మండల విద్యాధికారిగా ప్రధానోపాధ్యాయునిగా ఉపాధ్యాయునిగా చేసి ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నానని గత కొంతకాలంగా పెద్దపల్లి పార్లమెంటు టికెట్ ను స్థానికేతరులకు కేటాయించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందకుండా కుంటుపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పార్లమెంట్ పరిధిలో అన్ని వనరులు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యంగా కనిపిస్తుందని విద్యా వైద్యం లేదని కనీసం వ్యవసాయ రంగంలో అభివృద్ధి కూడా సాధించలేని పరిస్థితి ఉందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరగకపోవడం దురదృష్టకరమన్నారు ఇక్కడ ఉన్నటువంటి నీళ్లు గ్రానైట్ ఇసుక ఇంకా అనేక వనరులు హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు తరలించకపోయి పెద్దపల్లి పార్లమెంటును పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు గతంలో పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఈ ప్రాంత యువత కోసం ఏ ఒక్క కంపెనీ ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు గతంలో ఎంపీగా గెలిచిన అభ్యర్థులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోగా స్థానికంగా ఉండకుండా హైదరాబాద్ వంటి ప్రాంతాలకు పరిమితం అవుతున్నారని తద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు విద్యారంగంలో చూసినట్లయితే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఈ ప్రాంతంలో చాలా తక్కువగా ఉన్నాయని ఉన్నత విద్య కోసం నిరుపేద విద్యార్థులు హైదరాబాద్ వరంగల్ ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి పట్టిందని ఆరోపించారు ఇక్కడ ఒక్క విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన దాఖలాలు కూడా లేవన్నారు పోటీ చేయడం డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకొని రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని అన్నారు మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు ఒక్క కంపెనీ ఏర్పాటు చేయకపోగా అన్ని రాష్ట్రాలలో తమ కంపెనీలను ఏర్పాటు చేశారని పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాత్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు మేధావులు యువకులు విద్యార్థులు మహిళలు ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనను పార్లమెంటు ఎన్నికల్లో బలపరచాలని మూడు లక్షల మంది ఎస్సీ మాదిగ సామాజిక వర్గ ఓటర్లు తనకు మద్దతు పలకాలని ప్రొఫెసర్ వాసర్ల నతన్యల్ కోరారు ఈ విలేకరుల సమావేశంలో కర్రే నరోత్తం రెడ్డి దొడ్డే బాపు తదితరులు ఉన్నారు

## ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు కు పాలాభిషేకం



ముత్తారం మార్చి,13 (ప్రజాజ్యోతి): ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామం నుండి వయా అడవి శ్రీరాంపూర్ ఓడేడు వరకు15 కిలోమీటర్ల రోడ్డు సి ఆర్ ఐ ఎఫ్, నిధులతోని మంజూరు చేసిన ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నాగిని జగన్మోహన్రావు ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెలరాజయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేపిస్తూ రాష్ట్రంలోనే మంథని నియోజక వర్గాన్ని ఉన్నత స్థానంలో ఉంచడానికి మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూర్ కాపు కార్పొరేషన్ ఏర్పాటుతో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకాలు

జగిత్యాల టౌన్, మార్చి 13 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలభిషేకాలు చేశారు. మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. సంఘ నాయకులతో ర్యాలీగా వెల్లి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్, హరిఅశోక్ కుమార్ మాట్లాడుతూ మా ప్రభుత్వం వస్తే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో



పెట్టి వంద రోజుల్లోనే కార్పొరేషన్ కు సహకరించిన మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీటి అంజయ్య పటేల్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, చిట్ల అంజన్న, ఆకుల నాగరాజు, బండారి విజయ్, తోట నరేష్, గోపు రాజేష్, జంగిలి చంద్రమౌళి, బాస మహేష్, ముస్కే శ్రీనివాస్, పిట్ట రాజన్న, వొడ్నాల జగన్, భూమన్న, కడారి రాజేందర్, దేవెందర్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 22 లోపు డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -13: డీఎస్సీలో భాగంగా ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులను మార్చి 22 వరకు సమర్పించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు మార్చి 14 నుంచి మార్చి 22 వరకు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షలలోపు ఉండాలని, రిజర్వేషన్, ఇంటర్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 0878-2268686 నందు సంప్రదించాలని డాక్టర్ రవికుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## అభివృద్ధి పనులకు భూమి పూజ

కథలాపూర్, మార్చి 13(ప్రజాజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచి బైర హేమలత మల్లేష్ భూమిపూజ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరుతో నాగదేవత గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నారై బైర దేవ్ యాదవ్, చెదలు సత్యనారాయణ, గాజ ప్రభాకర్, లోక నర్సారెడ్డి, కాటిపెల్లి పెద్ద భూమా రెడ్డి, కట్ట శంకర్, మహేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార విలువలపై అవగాహన సదస్సు



బీరుపూర్, మర్చి 13 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలో 1,2 అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహారంపై మరియు ప్రీ స్కూల్ కార్యక్రమాలపై గర్భిణీలకు ప్రీస్కూల్ పిల్లల తల్లులకు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలిమ మాట్లాడుతూ బాలికలు బాల్యాఆరంభ విద్యపై అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించి రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లులు పిల్లలతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ సీతాబాయ్ హనుమక్క, హెల్త్ సిబ్బంది నీరజ, జ్యోతి, సీత, రాజేశ్వరి, అంగన్వాడి ఆయా ఇందిరా మరియు తల్లులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి పై అవగాహన సదస్సు

సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని వెంకటస్వామి విగ్రహం వద్ద క్షయ వ్యాధి హెచ్ఐవి వ్యాధి పైన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించిన పద్మపాని సొసైటీ క్రాంతి కళాబృందం ఈ సందర్భంగా డిస్టిక్ కో ఆర్డినేటర్ లోకిని రమేష్ మాట్లాడుతూ క్షయ హెచ్ఐవి వ్యాధి సోకితే తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉంటాయని దీనివల్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటాచారి. నల్ల ఆంజనేయులు. మాధవి ప్రకాష్. పద్మపాని సొసైటీ లింక్ వర్కర్లు శ్రీలత. సంపత్ పాల్గొన్నారు.

## మహారాష్ట్ర కోర్టులో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు



సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) మహారాష్ట్రలోని బిలోలి సెషన్ కోర్టుకు బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు. గతంలో టిడిపి ఎమ్మెల్యేలుగా బాబ్లీ ప్రాజెక్టు నీటి విడుదల విషయంలో పోరాటం చేసిన క్రమంలో మహారాష్ట్ర పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు కేసు పేషి విషయమై కోర్టుకు హాజరయ్యారు. వీరి వెంట రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు షిండే రత్నం ఉన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడా



కొడిమ్యాల,మార్చి 13,(ప్రజాజ్యోతి):పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో అంగన్వాడీ-4 టీచర్ అర్చన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి,తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు.ఆయా మాలతి,ఆశ కార్యకర్త వర్ష,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## కాలిపోయిన ఇల్లును పరిశీలించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయశ్రీ



కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి ), మార్చి 12 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామానికి చెందిన లాటుకూరి లక్ష్మయ్యకు చెందిన పూరిల్లు ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది ఇల్లు కాలిపోయి నిరాశయులైన భాదిత కుటుంబాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయశ్రీ మంగళవారం రోజున పరామర్శించారు కాలిన నష్టాన్ని అంచనా వేసి ఆర్థిక సహాయం కొరకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఆమె పేర్కొంది ఆమె వెంట వీఆర్ఏ సతీష్ తదితరులున్నారు

# స్పెల్లింగ్ బీ విజేతలకు సైకిళ్లు పంపిణీ చేసిన కాకతీయ విద్యాసంస్థల అధినేత

- విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు
- విద్యార్థులకు శారీరక దృఢత్వం కోసం క్రీడా పోటీలు
- మండల కేంద్రంలో కార్పొరేట్ విద్య
- 2024-25 విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యాబోధన
- చైర్మన్, కరెస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు




జమ్మికుంట, మార్చి13( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని స్థానిక కాకతీయ పాఠశాలలో గత నెల ఫిబ్రవరి లో నిర్వహించిన స్పెల్లింగ్ బీ విజేతలకు సైకిళ్ళని కాకతీయ విద్యా సంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గత నెల ఫిబ్రవరి లో పాఠశాల ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ లో ప్రావీణ్యం పెంపొందించేందుకు విద్యార్థులకు స్పెల్ బి పోటీలను నిర్వహించామని తెలిపారు.. దీనితో విద్యార్థులలో పోటీ తత్వం పెంపొంది భవిష్యత్తులో విద్యా, ఉద్యోగాలకు ఏ విధంగా పోటీ ఉంటుందో ఇప్పటి నుండే విద్యార్థులు అలవర్చుకొని, దీనితో ఉజ్వల భవిష్యత్తు పొందడానికి ఏ విధంగా చదవాలో,ఏవిధంగా జ్ఞాపకశక్తి ని పెంపొందించుకోవచ్చునో ఇప్పటినుండే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.. దీంతో పాటు 2024-25 విద్యా సంవత్సరం నుండి శ్రీ కాకతీయ పాఠశాలలో సీబీఎస్ఈ విద్య ను అందిస్తూ దేశ నలుమూలల నుండి ఉపాధ్యాయులను ఎంపిక చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు ఏర్పాటు చేస్తున్నామని, అడ్మిషన్ ప్రక్రియ కూడా ప్రారంభించామని తెలిపారు... కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మండల కేంద్రంలోనే గత 33 సంవత్సరాలుగా విద్యను అందిస్తున్నామని తెలిపారు..అనంతరం స్పెల్లింగ్ బీ కార్యక్రమంలో 3 రౌండ్స్ తరువాత ప్రతి తరగతి నుండి ఒక్కరి చొప్పున విజేతలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి సుమారు 5వేల విలువ చేసే సైకిల్ ని అందజేసినట్లు తెలిపారు...9వ తరగతి నుండి నాగపూరి రిషి ప్రియ,8వ తరగతి నుండి పంజల అభిజ్ఞ,7వ తరగతి నుండి బేరి హర్షిత్,6వ తరగతి నుండి చేరాల కృతికా,5వ తరగతి నుండి గుర్రపు మనోహర్ లు స్పెల్ బి విజేతలుగా నిలిచి సైకిల్ గెలిపొందరని తెలిపారు..అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ఫిబ్రవరి నెలలో వారం రోజులపాటు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకి షీల్డ్స్, మెడల్స్, ఇతర బహుమతులు విద్యార్థులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -13:జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం కొరకు సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.






## ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ర్యాలీ

ప్రజా జ్యోతి మర్చి 13 సైదాపూర్ ప్లాస్టిక్ కవర్ల వాడడం వల్ల పర్యావరణానికి పెను ప్రమాదం సంభవిస్తుందని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. బుధవారము మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి, లస్మన్నపల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని ప్రధాన వీధులు , రహదారులను శుభ్రము చేసి గ్రామంలోని నర్సరీ కేంద్రంలో కలుపు మొక్కలను ఏరివేశారు. తదనంతరము ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ కాయిత రాములు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి ,కోమల, హరీష్, వాలంటర్లు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) : కవయిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ,బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొ ల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ముద్రించిన మొల్ల మాంబ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టి.కె .శ్రీనివాస్ మాట్లాడుతూ కవయిత్రి మొల్ల మాంబ 1440 లో జన్మించిగా, నుండి గా 1530 మూలమాంబ లో మృతి చెందిందని అన్నారు. మొల్ల రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి చక్కటి సరళి భాషలో అనువదించాలని అన్నారు. మొల్లమాంబ 16వ శతాబ్దపు కవయిత్రిగా పేరుగాంచారు. 2017 లో కేంద్ర ప్రభుత్వం మొ ల్ల మాంబ తపాలా బిళ్లను విడుదల చేసిందన్నారు. కడప నేటి వైయస్సార్ జిల్లా జిల్లా గోపవరం గ్రామం లో కవయిత్రి మొల్ల కుమ్మరి కుల కుటుంబంలో జన్మించాలని అన్నారు. ఆమె రచనలను ఏ రాజుకు అంకితం ఇవ్వకుండా శివునికి అంకితం చేశారని అన్నారు. కవయిత్రి మొల్ల జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని టీ.కే .శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నల్లవెల్లి ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి టి.కె. రమేష్, కుమ్మర సంఘం నాయకులు టి.కే. సత్యనారాయణ, టి.కే .సాయిలు,టి.కే లచ్చయ్య, నాంపల్లి రవీందర్, నాంపల్లి విజయ్ కుమార్, విజ్జగిరి సంజువ్ ,టి కే అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తై బజారు వేలం 9.9 లక్షలు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మున్సిపాలిటీ తై బజారుకు బుధవారం నిర్వహించిన వేలం పాటలో పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పాల్గొనగా 9.90 లక్షల రూపాయలకు వేలం పాడగా నిబంధనల ప్రకారం అధికంగా వేలం పాడిన



అల్గొట్ నరేందర్ కు 2024-25 సంవత్సరంకు తై బజారు నిర్వహణకు లైసెన్స్ జరిచేసినట్లు కమిషనర్ టి మోహన్ తెలిపారు.

## యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపిన యాదవులు**



మంథని, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 16 కార్పొరేషన్ లు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి యాదవ సంఘం నాయకులు మాధరబోయిన కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్లలో ఒక్కటైన యాదవ కుర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.ఈ యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనకబడిన యాదవ కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న యాదవ కుర్మ యువతకు ఉపాధి కల్పనకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.బ్యాంక్ లోన్ లు రావడం వలన వారికీ ఉపాధి లభిస్తుందని తద్వారా నిరుద్యోగ సమస్య నిర్మూలించబడుతుందని అన్నారు. యాదవ కురుమల కార్పొరేషన్ కు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని యాదవ సంఘం నాయకులు యాదవ కులస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.



## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు

సిరిసిల్ల, మార్చి 13, (ప్రజాజ్యోతి): ఎంపీహెచ్ఎస్ పెద్దూరు పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు తుమ్మ విజయ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. కొంపల్లి శ్రీకాంత్ పాఠశాలకు నాలుగు సీసీ కెమెరాలు కూడా బహుకరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ జీవన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, గణేష్, రాజ్ కుమార్, మహేష్, కల్పన, వాణిశ్రీ, వీణ, ప్రమీల, రమాదేవి, ప్రణయ, స్రవంతి, నవ్య లక్ష్మీ పాల్గొన్నారు.

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన
## ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**రెడ్డి కార్పొరేషన్ పోరాట సమితి నాయకులు బద్దం. శ్రీనివాస్ రెడ్డి**



మల్లాపూర్ మార్చ్13,ప్రజాజ్యోతి: రెడ్డి హక్కుల కోసం,రెడ్డి కార్పొరేషన్ కోసం గత తొమ్మిదేళ్లుగా చేస్తున్న పోరాటాన్ని గుర్తించి,రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి రెడ్డి సంఘం నాయకులు బద్దం. శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ సాధనలో ఎన్నో సార్లు అరెస్టులు, నిర్బంధనలు ఎదుర్కున్నామని అవన్ని పోరాటాలకి పలితం అని,గత ప్రభుత్వం 2018 మేనిఫెస్టో లో ప్రకటించి కూడా గెలిచాక ఏర్పాటు చేయకుండా రెడ్డిలను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల లోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకి నిదర్శనం అని కొనియాడారు. పేద రెడ్డిలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని కార్పొరేషన్ తో పేద రెడ్డిలకి ప్రభుత్వ బరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని కార్పొరేషన్ ఏర్పాటు కి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి వర్గానికి, ప్రభుత్వ పెద్దలకి, సహకరించిన ఎమ్మెల్యే లకి నాటి నుండి కార్పొరేషన్ సాధనలో పోరాడిన అన్ని రెడ్డి సంఘాలకి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించాలి



రాయికల్, మార్చి 13 (ప్రజా జ్యోతి) : రాయికల్, భూపతి పూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయుల డీఏ బకాయలు చెల్లించాలని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ లో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంతో పాటు గత సంవత్సర డీఏ బకాయలు రాక సీపీఎస్ ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఅర్సీ బకాయిలు మూడు మాత్రమే వచ్చాయని, ఇంకా 15 బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంతడుపు గంగారాజం, మండల అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపాముల రమేష్, కార్యదర్శి దొంతి సతీష్, కడకుంట్ల అభయరాజ్, ఉషకోలా రాము, లక్కడి రాజారెడ్డి, సిలివెరీ రమేష్, సురేందర్, హరికృష్ణలు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**




సిరిసిల్ల, మార్చి 13, (ప్రజాజ్యోతి): రెడ్డి బిడ్డల అభ్యున్నతికి నిరుపేద రెడ్డి అభివృద్ధికి దోహదపడే రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని రాజన్న జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం హర్షిస్తూ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి మాట్లాడుతూ కోల్పోతున్న రెడ్ల హక్కుల సాధన లక్ష్యంగా రెడ్డి బిడ్డలు ఏకతాటిపై రెడ్డి కార్పొరేషన్ సాధనకై ఏళ్ల తరబడి అనేక ఉద్యమాలు నిర్వహించారని, అధికారంలోకి రాగానే రెడ్ల ఆకాంక్షలు నెరవేరుస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి హామీ ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి స్వాగతిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఆనాడు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి మూడు నెలల్లోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వారి మంత్రివర్గ బృందానికి కూడా ప్రత్యేక ఉద్యమ అభినందనలు తెలిపారు. రెడ్లకు కార్పొరేషన్ ఏంటి, రిజర్వేషన్లు ఏంటి అంటూ వెటకారంగా మాట్లాడిన రోజు నుండి రెడ్లలో కూడా పేదలు ఉన్నారని గుర్తించిన సంబంధ రెడ్డి బిడ్డలు అవి సాధించే రోజు వరకు పలు రకాలుగా కార్యక్రమాలు నిర్వహించి, పేదరెడ్ల పక్షాన చేసిన నిరంతర పోరాటాల ఫలితమే ప్రస్తుత రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు బీజాలు పడ్డాయన్నారు. వేలాదిమంది రెడ్డి ప్రతినిధులు అరెస్టులు, కేసులు ఇబ్బందులు నిర్బంధాలు ఎదుర్కొన్నగా 2019లో అగ్రవర్ణ పేదలకు పది శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఏర్పాటు కావడానికి, నేడు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం కావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యమంలో పాల్గొన్న రెడ్డి ప్రతినిధులకు, రెడ్డి బంధువులకు జిల్లా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో రెడ్ల హక్కుల సాధనలో మిగతా సమస్యలను పరిష్కారంలో అందరి సహకారంతో సాధించుకుందామని కూర అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి అధ్యక్షులు కనిమెని చక్రధర్ రెడ్డి, నేవూరి వెంకట్ రెడ్డి, మద్దూరి రాము రెడ్డి, ఎడుమల భూపాల్ రెడ్డి, ఎడుమల హన్మంత రెడ్డి, కనిమేనీ శ్రీనివాస్ రెడ్డి, ఎగుమమిడి కృష్ణా రెడ్డి, బానపురం రంగారెడ్డి, బొందుగుల దేవి రెడ్డి, నల్ల నాగి రెడ్డి,బిచ్చాల ,రాజి రెడ్డి, కుంబాల మల్లా రెడ్డి, గూడ విజయ్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సంజీవ రెడ్డి, తిరుపతి రెడ్డి, పన్నా రెడ్డి, చల్ల రవిందర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మనగుర్తి గ్రామంలోస్కూల్ ఆవరణలో
## సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తే అడ్డుకుంటాం



**తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్**

ప్రజా జ్యోతి, మర్చి 13, సైదాపూర్: అమ్మనగుర్తి గ్రామంలో గల హై స్కూల్ ఆవరణలో నిర్మించాలనుకుంటున్న సబ్ స్టేషన్ ని వెంటనే నిలుపుదల చేయాలనీ BRS పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం.స్కూల్ సంబంధించిన 0.24గుంటల భూమిని సబ్ స్టేషన్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు.గతంలో తెరాస పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో అమ్మనగుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి 2020 సంవత్సరంలో 1.66 (కోటి అరవై ఆరు లక్షలు )సాంక్షన్ అయ్యాయి. అప్పుడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు స్కూల్ ఆవరణలో సబ్ స్టేషన్ వేయద్దు అని ధర్నాలు, నిరసనలు పెద్దఎత్తున జరిపారు.దీనితో అమ్మనగుర్తి గ్రామ పంచాయితీ పాలకవర్గం సబ్ స్టేషన్ రద్దు చేయాలనీ గ్రామ సభలో తీర్మానం చేశారు మరియు స్కూలుకి భూమి తిరిగి స్కూల్ కి పట్టా చేయాలని తీర్మానించారు.దానితో ఎమ్మెల్యే గారు స్కూల్లో వేయద్దు అని మరియు స్కూల్ స్థలాన్ని కాపాడాలని కరెంటు మరియు ఎమ్మార్వో అధికారులని అదేశించారు. ఇప్పుడు అధికార పార్టీ ఐనా కాంగ్రెస్ నాయకులు మళ్ళీ స్కూల్ లో సబ్ స్టేషన్ వేయాలని అంటున్నారు ఇది ఎంతవరుకు కరెక్ట్. అప్పుడు అనుకూలం కానీ స్థలం ఇప్పుడు ఎ విధంగా అనుకూలమో చెప్పాలని ఏద్దేవా చేశారు. సబ్ స్టేషన్ కి మేము వ్యతిరేకం కాదు స్కూల్లో కాకుండా వేరే ప్లేస్ లో వేయాలని కోరుతున్నాం లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నుండి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అందే రాజు,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు లంకదాసరి తిరుపతి,లంకదాసరి పర్శరాములు, జక్కినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గంలోని రోడ్లకు 60 కోట్లు మంజూరు



**హర్షం వ్యక్తం చేస్తున్న మంథని ప్రాంత ప్రజలు**

మంథని, మార్చి 13 (ప్రజాజ్యోతి): మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ – దామెరకుంట, ముత్తారం మండలం ఖమ్మంపల్లి – ఓడేడు రోడ్డు వెడల్పు కొరకు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద 60 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రోడ్ల వెడల్పు వరకు నిధులు విడుదల కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

**కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు**

కోనరావుపేట మార్చి 12 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆన్నారు. అలాగే ముదిరాజ్ జాతిని ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడానికి ప్రతి బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు ముదిరాజ్ కార్పొరేషన్ కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయినీ దేవరాజ్, మానుకసత్యం అన్నబోయిన సురేష్, అంబటి చంద్రమౌళి, యూత్ నాయకులు రాకేష్, ప్రవీణ్, భగత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నేత్ర దానం తో పునర్జన్మ



గోదావరిఖని, మార్చి 13 (ప్రజా జ్యోతి): మరణించినా ఆయన చూపు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. మరో ఇద్దరు అంధులకు ఆయన నేత్రాలు వెలుగులు ప్రసాదించారు. గోదావరిఖని పరుశరాంనగర్ కు చెందిన గడ్డి రాజ కొమురయ్య(50) అనే ప్రైవేట్ ఐటీఐ మాజీ డైరెక్టర్ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. నేత్రదానంతో మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని మృతుని కుటుంబ సభ్యులకు మాజీ కానిస్టేబుల్ దేవి లక్ష్మీనర్సయ్య, బ్ల్యూడార్ట్ కొరియర్ నిర్వాహకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి క్రాంతి అవగాహన కల్పించారు. సమాజ హితం కోసం దుఃఖంలో కూడా రాజ కొమురయ్య నేత్రాలను దానం చేయడానికి తల్లిదండ్రులు రాజయ్య-రాయమల్లమ్మ, భార్య శ్రీదేవి, కొడుకు రోహిత్ కుమార్, సోదరులు మల్లేష్, సదానందం, శ్రీనివాస్ స్పందించి ముందుకు వచ్చారు. దింతో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో రాజ కొమురయ్య నేత్రాలను, టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సేకరించి హైదరాబాద్ కు తరలించారు. నేత్రదాత రాజ కొమురయ్య అకాల మరణం పట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, చంద్రమౌళి, కే.ఎస్.వాసు, అన్నపూర్ణ, బోళ్ల చంద్రశేఖర్, రాములు, కవిత, శశికళ, శారదా, జ్యోతి, భీష్మాచారి ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నేత్రదానం చేసిన కుటుంబాన్ని అభినందించారు.

## మంత్రి ని కలిసిన సింగరేణి ఆర్జీవన్ జీఎం



గోదావరిఖని, మార్చి 13 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను ఆర్జీవన్ 1 జీఎం చింతల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. గోదావరిఖనికి వచ్చిన మంత్రిని కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందజేశారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి రామగుండంకు సంబంధించి సంక్షేమ పనులు, పలు విషయాలను మంత్రికి వివరించారు.

## పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



జగిత్యాల ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్యపల్లె, చిన్నపూర్ గ్రామాల్లో ఈజీఎస్ కింద గ్రామానికి రూ.10 లక్షల చొప్పున మంజూరైన సీసీ రోడ్డు పనులను గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో జాతీయ ఉపాధి హామీ పథకం ప్రత్యేక నిధులనుండి పలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు అవ్వగా సీసీ రోడ్డు పనిని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ సూచనల మేరకు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో నాయకులు పూజల కనకయ్య, రవీందర్, నర్సయ్య, చల్ల తిరుపతి, బియ్యాల రామయ్య, రాచర్ల సత్తయ్య, బియ్యాల లచ్చయ్య, చల్ల గంగయ్య, వుల్వకని మల్లేశం, మడ్డి శ్రీనివాస్, చల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందన్ కి అంతిమ వీడ్కోలు

**వాడ వాడ ఊరంతా తరలివచ్చిన ప్రజలు**

**శోక తప్త హృదయంతో చితికి నిప్పు పెట్టిన పెట్టిన తండ్రి**



శంకరపట్నం, మార్చ్ 13 ( ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు, ప్రముఖ విత్తన వ్యాపారి గాజుల శ్రీనివాస్ తనయుడు నందన్ (చోటు) అనారోగ్యానికి గురై, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మరణించాడు. కాగా ఆరోగ్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రాణం పోయాలన్నకున్న తల్లిదండ్రులు తమ తనయుడి శరీర అవయవాలను జీవన్ ధాన్ ప్రభుత్వ సంస్థకి దానం చేసిన సంగతి తెలిసిందే.బుధవారం స్వగ్రామం మండల కేంద్రం కేశవపట్నంలో నందన్ అంతిమయాత్ర స్మశాన వాటిక వరకు బాణసంచా పేల్చుతూ, డప్పు కళాకారుల నృత్యాలు, మధుర జ్ఞాపక గానాలతో ఘనంగా నిర్వహించారు. గాజుల అభిమానులు, స్నేహితులు, కుల బాంధవులు తరలిరాగా, కడసారి చూపుల కోసం వాడ వాడ ఊరంతా ప్రజలు కలిసి వచ్చి మృతుడు చోటు నందన్ తో గల జ్ఞాపకాలను నెమరు వేసుకుని అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలకగా శోకతప్త హృదయంతో తండ్రి శ్రీనివాస్ నందన్ చితికి నిప్పు పెట్టి అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ హృదయ విధాకర ఘటనను చూసి బాధాతప్త హృదయాలతో కంటతడి పెట్టారు. మండల వ్యాప్తంగా ప్రముఖులు అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



ముస్తాబాద్ మార్చి 13(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఏఎంఆర్ గార్డెన్ లో బిజెపి నాయకుడు గుడికందుల మహేందర్ రెడ్డి సోదరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మరియు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో కరెడ్ల తిరుమల రెడ్డి,కరెడ్ల యాదగిరి రెడ్డి,కరెడ్ల రాజా కిరణ్ రెడ్డి, కస్తూరి కార్తీక్ రెడ్డి, గుడికందుల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటుతో పేదలకు న్యాయం

**రెడ్డి జేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ ఎన్నం కిషన్ రెడ్డి**



జగిత్యాల ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి) : గత కొన్నేళ్లుగా రెడ్డిల హక్కుల సాధనకోసం వివిధ రూపాల్లో శాంతియుతంగా ఉద్యమాలు చేసినా ఫలితంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటు చేయడం అభినందనీయమని, దీంతో పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందని రెడ్డి జేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాలలో కిషన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2017లో హైదరాబాద్ లో నిర్వహించిన రెడ్ల మహా గర్జన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పేద రెడ్డిల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. రెడ్డిలో చాలా మంది పేదలున్నారని కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం మూలంగా వారికి ఆర్థిక ఊరట లభిస్తుందన్నారు. పెన్షన్లు, వ్యాపారాలకు రుణాలు, విద్యార్థుల ఉన్నత చదువులకు విదేశీ విద్యా నిధి పథకం, తదితర సంక్షేమ ఫలాలు పేద రెడ్లకు అందుతాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నానని, అలాగే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం హుస్నాబాద్ నుండి సిద్దిపేటకు చేపట్టిన 3 రోజుల పాదయాత్రలో తాను పాల్గొన్నానని కిషన్ రెడ్డి తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రివర్గం, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు తెలంగాణ రెడ్డి సమాజం పక్షాన ఎన్నం కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో రెడ్డి ప్రతినిధులు వేముల కేశవరెడ్డి, యాళ్ల భాస్కర్ రెడ్డి, గొట్టికుక్కల దశరథ రెడ్డి, యాళ్ల భరత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, నవీన్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, రజిత, మాధురి, లక్ష్మి, పద్మ, భాగ్యరెడ్డి, అరుణ, సంగీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట తహశీల్దార్ రజని ఇంట్లో ఏసీబీ సోదాలు

**ఏకకాలంలో తహశీల్దార్**
**బంధువుల ఇండ్లలో ఏసీబీ దాడులు**



జమ్మికుంట, మార్చి13( ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్ రజని ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు..ఆదాయానికి మించి ఆస్తుల కేసులో బుధవారం ఉదయం నుండి ఈ దాడులు చేస్తున్నట్టుగా సమాచారం. హన్మకొండలోని కెవిఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న తహశీల్దార్ రజని.. జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డికి బంధువని తెలస్తోంది. ఆమె ఇంటితో పాటు గతంలో రజని పనిచేసిన వివిధ మండలాల్లో, ఏకకాలంలో తహశీల్దార్ బంధువుల ఇండ్లలో కూడా ఏసీబీ బృందాలు దాడులు చేస్తున్నట్టుగా సమాచారం. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ఏసీబీ అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నారు. అయితే సోదాలు కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలు తెలియరావల్సి ఉంది.

**గతంలో ఐదు సార్లు మిస్..?**

ఎక్కువగా ప్రైమ్ ఏరియా పోస్టింగుల్లోనే కొనసాగిన తహసీల్దార్ రజనిపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చినట్టుగా తెలుస్తోంది. బాధితులు కొంతమంది ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెడ్ హైండెడ్ గా ట్రాప్ చేసేందుకు ప్రయత్నించినట్టుగా తెలుస్తోంది. ఐదు సార్లు ఆమెను పట్టుకునేందుకు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినప్పటికీ చివరి క్షణంలో మిస్సయినట్టుగా సమాచారం. అయితే ఆరోసారి మాత్రం ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు దాడులను చేపట్టారు.. ఎంత నగదు పట్టుకున్నారో ఇంకా అధికారికంగా ఇంకా తేల్చలేదు..

## యువత భవిష్యత్తుపై అవగాహన చేసుకోవాలి



ముత్తారం మార్చి ,13 (ప్రజా జ్యోతి)బుధవారం రోజు మండల కేంద్రంలోని సర్వారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు , ఆడపిల్లలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్ధం బేటి బచావో బేటి పడావో అన్ని కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించరు.మరియు ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని కళాబృందం చేత పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు, ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు ఈదునూరి పద్మ కోంద్ర వెంకన్న గౌడ్ ఇల్లందుల మల్లేష్ గౌడ్ సలేంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ బుర్ర శంకర్ కన్నూరి రేణుక కట్కూరి శ్రీవల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..

## ఎస్ డి ఎఫ్ నిధులతో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ



ముస్తాబాద్ మార్చి 13(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్,రాంరెడ్డిపల్లి, తెర్లు మద్ది గ్రామాలలో ఎస్డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పోతుగల్ గ్రామానికి 10 లక్షలు,రామ్ రెడ్డి పల్లి గ్రామానికి ఐదు లక్షలు, తెర్లుమద్ది గ్రామానికి3.25లక్షలు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి గుండం నరసయ్య, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు,కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు హాజరై పనులను ప్రారంభించారు.ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు, జిల్లా కార్యదర్శి పెద్దగారి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు క్యారం రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, సీనియర్ నాయకులు వంగమోహన్ రెడ్డి, నారాయణరెడ్డి,హనుమంతరావు,కేసుగాని రాజయ్య, పుట్ట శ్రీనివాస్,పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్యా కేసులో నిందితునికి జీవిత ఖైదు

జగిత్యాల క్రైమ్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : హత్య కేసులో నిందితునికి కోర్టు జీవిత ఖైదు విధించిందని స్థానిక పోలీసులు తెలిపారు. వారి తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాలకు చెందిన డొక్కా రాజారామ్ అనే వ్యక్తి భార్య, పిల్లలతో కలిసి జగిత్యాల పట్టణంలో నివసిస్తూ ప్లాస్టిక్ సామాన్లు పోగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 2023 అక్టోబర్ 18న రాజారామ్ జగిత్యాల పట్టణంలోని చిన్న కెనాల్ వద్ద మస్తాన్, తుపాకి రాముడు అనే వ్యక్తులతో కలిసి మద్యం సేవించారు. ఈ క్రమంలో రాజారామ్ జేబులో నుండి మస్తాన్ 500 నోట్లు తీసుకున్నాడు. ఈ విషయమై రాజారంకు, మస్తాన్ కు గొడవ జరిగింది. ఇదే గొడవ మనసులో పెట్టుకొని రాజారాంను చంపేస్తానని మస్తాన్ అందరి ముందు హెచ్చరించి వెళ్లడం జరిగింది. 2022 అక్టోబర్ 19న చిన్న కెనాల వద్ద ఉన్న చెట్టు కింద రాజారామ్ పడుకొని ఉన్న విషయాన్ని గమనించిన మస్తాన్ బండరాయితో తలపై బాది హత్య చేశాడు. మృతుని భార్య అయిన డొక్కా గంగమణి ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు అయన మస్తాన్ ను కోర్టులో హాజరు పరిచారు. కేస్ ను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ యొక్క కేస్ లో పీపీగా మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్ పెక్టర్ కిషోర్, సీఎంఎస్ ఎస్సై జీ. రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ నిందితునికి శిక్ష పడడంలో, కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేసులో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయబోయే రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు రూపిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశాడు పట్టుదలతో క్రమశిక్షణతో కష్టపడి మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల పేరు తీసుకురావాలని మా పిల్లలు కష్టపడి ఉన్నత చదువులు చదివి ఈరోజు గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారని మునుముందు పాఠశాలకు మరియు విద్యార్థులకు విద్యా పరంగా మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రూపిరెడ్డి రాజిరెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న జగిత్యాల బస్ మహిళా కండక్టర్

రాయికల్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : జగిత్యాల ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ షబానా బేగం విధులు నిర్వహిస్తున్న బస్ లో దొరికిన బంగారు నగలను ప్రయాణికు రాలికి తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్నారు. రాయికల్ – ఇటిక్యాల బస్సులో ప్రయాణిస్తున్న ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల లక్ష్మి తన తులం నర బంగారు పుస్తె లతాడును బస్సులో పోగొట్టుకున్నారు. అట్టి పుస్తెలతాడు షబానా బేగంకు దొరుకగా బస్ డిపోలో అందించి తన నిజాయితీ చాటుకున్నారు. షబానా బేగం నిజాయితీని ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల విడుకోలు పార్టీ



మల్లాపూర్ మార్చి 13 ప్రజా జ్యోతి ; మల్లాపూర్ మండలం లోని సిర్పూర్ గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. వీడుకోలు పార్టీలో విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ పాల్గొని పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధాకర్, శంకర్, వెంకటరమణ,మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షా పరులకు వస్త్రదానం

రాయికల్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు ఎనుగంటి రాజు – గౌతమి పటేల్ దంపతుల కుమారుడు అద్విక్ జన్మదినం సందర్భంగా బుధవారం హనుమాన్ దీక్ష తీసుకుంటున్న ఐదుగురు స్వాములకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రతి మనిషికి సేవతో పాటు ఆధ్యాత్మికం అంతే అవసరం అని దైవ భక్తిలో లీనం అయితే అనేక రుగ్మతలు తొలగుతాయని అన్నారు. మనస్సు ప్రశాంతతో నిండుకుని మంచి నడకలతో పాటు సద్గుణాన్ని నేర్పుతుందని, అనేక వ్యసనాల నుండి మనిషి విముక్తి పొందుటకు దైవ మాలధారణ దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలభిషేకం



కొడిమ్యాల , మార్చి13, (ప్రజా జ్యోతి):పద్మశాలీల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పద్మశాలి కార్పొరేషన్ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి కులస్థులు బుదవారం రోజున అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాల భిషేకం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పద్మశాలి కులస్థులను గుర్తించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది రోజులలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు శ్రీను,గణేష్,శంకర్,రాజేశం,పు రుషోత్తం,మురళి తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ ఉద్యోగులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి –13: రాబోయే వేసవి కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగ కుండా చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం (ట్రెస్సా) పెద్దపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు రాబోయే వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.



సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని, మహిళా ప్రయాణికులు చాలా ఇబ్బందు లకు గురి కావాల్సి వస్తుందని మహిళా ప్రయాణికులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ కాకుండా పర్మనెంట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని, ఈ సమాచారాన్ని ఆర్టిసి బస్సు సిబ్బందికి అందజేయాలని ప్రతి బస్సు కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఆగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ చరవాణి లో గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కార్యదర్శి ఎం.మహేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో పవిత్రోత్సవాలకు అంకురార్పణ





మల్యాల, మార్చి 13 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో 13 వ తేదీ బుధవారం రోజున సాయంత్రం అంకురార్ప నతో పవిత్రోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి 14 వ తేదీ గురువారం రోజు నుండి 16 వ తేదీ శనివారం వరకు పవిత్రోత్సవం వైభవముగా నిర్వహిం చబడును ఉత్సవ విగ్రహాలను వేద పండితులు అర్చకులు మంగళ వాయిద్యాలు తో ఆలయం ముందున్న యాగ శాలలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్త మారుతి స్వామి జితేంద్రయ్య స్వామి,చిరంజీవి స్వామి, వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పి లిక్కర్ వ్యాన్ బోల్తా



మల్యాల, మార్చి 13 (ప్రజాజ్యోతి) : జగిత్యాల కరీంన గర్ ప్రధాన రహదారి మల్యాల మండలం డాక్టర్ విఆర్కె ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో బుధవారం లిక్కర్ వ్యాన్ బోల్తా ఘటనలో ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు సుమారు 2 లక్షల రూ మద్యం బాటిల్ ధ్వంసం అయ్యాయి అంచనా సమాజంలో గాయపడ్డ డ్రైవర్ మరియు మరో వ్యక్తిని చికిత్స నిమిత్తం వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి బోల్తా పడినట్లుగా తెలుస్తుంది. కరీంనగర్ డిపో నుంచి లోడ్ తో మూడు వ్యాన్లు కోరుట్ల లోని పలు వైన్ షాపులకు సరఫరా చేసేందుకు బయలుదేరగా ప్రమాదానికి గురైన లిక్కర్ వ్యాన్ లో సుమారు 50 లక్షల విలువ గల మద్యం ఉన్నట్లు సమాచారం.

# హత్యాయత్నం కేసులో జైలు శిక్ష

వేములవాడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర నాంపెల్లి (78) కి హత్యాయత్నం కేసులో జైలు శిక్ష,రూ.2000 జరిమానా విధిస్తూ వేములవాడ సబ్ జడ్జి సట్టు రవీందర్ బుధవారం తీర్పును ఇచ్చారని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూ టర్ గడ్డం లక్ష్మణ్ తెలిపారు. అదనపు పీపీ తెలిపిన కేసు వివరాల ప్రకారం అగుసట 23, 2016 చందుర్తి మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజారాం అనే అతనికి అతని అన్న అయిన బుర్ర నాంపల్లి అను అతను కమ్మ కత్తితో హత్యా యత్నం చేశాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఏ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగిందని తెలిపారు. అప్పటి చందుర్తి ఎస్సై శివకేశ వులు కేసు నిందితుల పైన చార్జిషీట్ దాఖలు చేయగా, ఈ కేసును అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్ బాధితుల పక్షాన కేసు వాదించడం జరిగిందని, సాక్షులను సకాలంలో కోర్టులో చందుర్తి కోర్టు కానిస్టే బుళ్ళ తిరుపతి, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ ప్రవేశ పెట్టగా, కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం వేములవాడ సబ్ జడ్జి సట్టు రవీందర్ నింది తునికి 1 సంవత్సరం జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ గడ్డం లక్ష్మణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా భాధితులకు న్యాయం జరిగేలా కృషి చేసిన అదనపు పీపీ గడ్డం లక్ష్మణ్, పోలీసు అధికారులందరినీ సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

## వేర్వేరు చోరీల్లో దొంగల అరెస్టు

**దొంగిలించిన సొత్తు, మూడు మోటార్ వాహనాల రికవరీ.**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 13 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా పట్టణంలోని తిలక్ నగర్ లో సోమవారం జరిగిన దొంగతనం కేసులో దొంగను పట్టుకొని అతని వద్దనుండి 24 వేల రూపాయలు,2 గ్రాముల బంగారు కమ్మలు,20 తులాల వెండి, ల్యాప్ టాప్, పట్టుచీర, దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని డిడి నగర్ వద్దెర కులానికి చెందిన కుంచపు వెంకటేష్, 32 ని అదుపులోకి తీసుకొన్నారు. మరోకేసులో మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడుతున్న మెట్ పల్లి మండలం వెంపేట్ లో నివాసముంటున్న మహారాష్ట్ర హల్లీ కి చెందిన సచిన్ రాందాస్,25, ఆదివాసీని అదు పులోకి తీసుకొని అతని వద్దనుండి మూడు మోటార్ సైకిల్ లు స్వాధీనం చేసుకొని నిందుతులను రిమాండ్ కి తరలించారు. కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహ రించిన పోలీసులను సిఐ అభినందించారు.

# నూకలమర్రి ఉన్నత పాఠశాలకి 4 లక్షలు మంజూరు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఉపద్యాయుల కృతజ్ఞతలు**

వేములవాడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏళ్లుగా బాత్ రూంలు, పాఠశాల మరమ్మతులు కోసం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి విద్యార్థుల కోసం నూతన బాత్ రూంల నిర్మాణం, మరమ్మత్తుల కోసం 4 లక్షలు మంజూరు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యార్థుల భవిష్యత్ కోసం స్పందించి నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన ఎంపిటిసి బొడ్డు శంకరవ్వ, బొడ్డు రాములు, వకుళ భరణం శ్రీనివాస్, పాలకుర్తి పర్శరాములు, నాగుల మల్లయ్య గౌడ్, రోమాల దేవయ్య, పోతురి నర్సయ్యలకు ఉపాధ్యా యులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.







## రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ మార్చి 13(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా గత ప్రభుత్వంలో ఎన్నో పోరాటాలు చేసిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోగా,దారిద్యరేఖకు దిగువనున్న రెడ్డి కులస్తులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన హామీలనే కాకుండ అన్ని కులాలకు చెందిన వారిని కలుపుకొని పరిపాలన విధానాన్ని సాగిస్తూ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంభాల మల్లారెడ్డి,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కుంభాల గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి ఆగం రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

రాయికల్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలు బాగా రాసి వందశాతం ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని రామాజీపేట్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ అన్నారు. బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు పార్టీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువును మధ్యలోనే ఆపివేకూడదని, చదువు, జ్ఞానంతోనే బంగారు భవిత నిర్మితమవుతుందని అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో విద్యనే వజ్రాయుధం లాంటిదని, దేశభక్తి, జాతీయ భావాలు కలిగి దేశం గర్వించే పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, సీనియర్ ఉపాధ్యాయులు తెనుగు రమేష్, సతీష్ కుమార్, శ్రీనివాస చారీ, విజయ్, బూసి రమ, అంజుం బేగం, మైస శేఖర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు లాండ్రీ షాప్ దగ్ధం



మల్లాపూర్ మార్చ్ 13 ప్రజా జ్యోతి ; ప్రమాదవశాత్తు లాండ్రీ షాప్ దగ్ధం అయిన సంఘటన మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఆరిపల్లి శ్రీనివాస్ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధి నిమిత్తం ల్యాండ్రి షాప్ నడుపుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి సమయంలో ఒక్కసారిగా ల్యాండ్రి షాపులో మంటలు చెలరేగడంతో షాప్ లో ఉన్న ఫర్నిచర్,మిషనరీ సామాగ్రి అలాగే బట్టలు దగ్ధమయ్యాయి. సంఘటన స్థలానికి రెవెన్యూ సిబ్బంది వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. డ్రై క్లీనింగ్ మిషన్, ఇస్త్రీ పెట్టె, చీరలు, ఫర్నిచర్ సామాగ్రి, ఇల్లు దగ్ధం కావడంతో సుమారు 2 లక్షల 98000 నష్టం వాటిల్లిందని తెలిపారు. కాగా బాధితులు మాట్లాడుతూ.. విద్యుత్ ఘాతంతో ప్రమాదం సంభవించిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# సింగరేణి కార్మికులకు కోరుకున్న క్వార్టర్లు ఇవ్వండి

**చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలి**
**తుమ్మల రాజారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు**




గోదావరిఖని, మార్చి 13 (ప్రజా జ్యోతి) : గోదావరిఖని హనుమాన్ నగర్ సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న కార్మికులకు కోరుకున్నచోట క్వార్టర్ల ను కేటాయించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని సిఐటియు ఆఫీసులో యూనియన్ కార్యకర్తలు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ గోదావరిఖని డెవలప్మెంట్ పేరుతో రోడ్డు విస్తరణలో భాగంగా అర్జున్ స్వీట్ హౌస్, మేదరి బస్తి వరకు, ఓల్డ్ అశోక్ ఏరియాలోని కార్మిక కుటుంబాలు నివసిస్తున్న 72 క్వార్టర్లు పోతున్నాయని, 15 రోజులలో వెళ్లిపోవాలని యజమాన్యం నోటీసులు జారీ చేసిందని గుర్తు చేశారు, గత 25 సంవత్సరాల నుంచి సింగల్ బెడ్ రూమ్ సరిపోక లక్ష నుండి మూడు లక్షల వరకు ఖర్చుపెట్టి అటుపక్క ఇటుపక్క షెడ్లు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సెక్టరు వన్ లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలను సెక్టార్2 వెళ్లిపొమ్మని లెటర్ ఇవ్వడం సరికాదన్నారు.సెక్టార్ వన్ లో పోతున్న క్వార్టర్ల ప్లేస్ లో సెక్టర్ వన్ లోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఏ రకంగా కార్మికులు షెడ్యూల్ వేసుకొని నిర్మించుకున్నారో అదే రకంగా యజమాన్యం ప్రభుత్వం కలిసి మరోసారి కార్మిక కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా సేమ్ టు సేమ్ క్వార్టర్లు నిర్మించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో అర్జి1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, సానం రవి, జి సాయి కృష్ణ, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, బీమా నాయక్, సురేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**
**గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ**
**చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల క్రైమ్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్హెచ్ వో, రెస్ట్ రూమ్, లాకప్ రూమ్లను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.





## మత్స్యగిరింద్ర స్వామి హుండి లెక్కింపు

శంకరపట్నం మార్చి 13 (ప్రజా జ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరింద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆలయం ఈ.ఓ సుధాకర్ సమక్షంలో లెక్కింపు చేపట్టగా హుండీల ద్వారా రూ.4,04,204, టికెట్ల ద్వారా రూ.1,90,211, దుకాణాల వేలం పాట ద్వారా 2,22,000, మొత్తము ఆదాయము రూ.8,16,415, మిశ్రమ బంగారం రూపంలో 20గ్రా, వెండి 266 గ్రా. స్వామివారికి కానుకలు వచ్చాయని తెలిపారు.

## యాదవ,కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



ముస్తాబాద్ మార్చి 13(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా గత ప్రభుత్వాన్ని యాదవ కురుమల పేద కుటుంబాలను ఆదుకోవడానికి వీలు ఉండేలా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు విన్నవించిన ఎలాంటి ఫలితం దక్కలేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోపే ఇచ్చిన హామీలనే కాకుండా అన్ని కులాలను కలుపుకొని పరిపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి, యాదవ కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ,యాదవ కురుమల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**జిల్లా సంఘం సభ్యులు మాణిక్యం గంగాధర్**



రాయికల్, మార్చి 13 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర వీరశైవ లింగ యాత్ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల జగిత్యాల జిల్లా వీరశైవ లింగాయత్ నాయకులు మాణిక్యం గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం, తెలంగాణ రాష్ట్రం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కార్పొరేషన్ ను నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే, వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం అభినందనీయమని, రాష్ట్ర వ్యాప్త వీరశైవ లింగాయత్ లింగ బలిజల చిరకాల కోరిక నెరవేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రులకు, జగిత్యాల జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తరపున ధన్యవాదాములు తెలియచేస్తున్నామని, అధికారం వచ్చిన వంద రోజుల్లో సుస్థిరమైన ప్రజాపాలన ఏర్పాటు దిశగా అడుగులు వేస్తూ, చారిత్రక నిర్ణయం తీసుకొని బీద వీరశైవ లింగాయత్ లింగ బలిజల సంక్షేమానికి దోహద పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి యావత్ తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజలు సర్వదా రుణపడి ఉంటారని గంగాధర్ తెలిపారు.

## సింగరేణి బీసీలకు లైజనింగ్ అధికారి ఏర్పాటు పై హర్షం



గోదావరిఖని, మార్చి 13 (ప్రజా జ్యోతి): సింగరేణిలో బీసీలకు లైజనింగ్ అధికారులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటించడంపై సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీవన్ జీడీకే లెవెన్ ఇంక్లైన్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సింగరేణి బిజీ అసోసియేషన్ గౌరవ సలహాదారు చిలక శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి బీసీలకు లైజనింగ్ ఆఫీసర్ అధికారికంగా ప్రకటించడం అభినందనీయం అన్నారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి బీసీ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గని మేనేజర్ నెహ్రూ , సింగరేణి బీసీ అసోసియేషన్ జిడికే 11 ఇంక్లైన్ సలహాదారులు సేఫ్టీ అధికారి మల్లేశం , సుధీర్ కుమార్ ఝా, సంక్షేమ అధికారి రవిందర్ , జాన్సన్, మల్లేష్, వసీం అక్రం , గని ఇతర అధికారులు పెద్ద ఎత్తున కార్మికులు కార్మిక ట్రేడ్ యూనియన్ల పిట్ సెక్రటరీలు రాజేశ్వర రావు, నాయిని శంకర్ ,సంపత్, బాస్కర్, శేఖర్,ఎస్సీ ఎస్టీ సంఘాల పిట్ సెక్రటరీలు రాకేష్, శంకర్, నాయకులు రామస్వామి, బీసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు ఆడెపు కిశోర్, మేకల రాజేశ్, బీసీ నాయకులు ఇప్పలపల్లి సతీష్ గజేందర్, అన్నం శ్రీనివాస్, జంగంపల్లి మల్లేశ్ ,అనవేన రమేశ్ , తిరుపతి, అంబటి శ్రీనివాస్, గడ్డం బాలు, కిరణ్ , గట్టురాజ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఎంపీటీసీ మంజుల-రవీందర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ విప్ కందువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లె మంజుల రవీందర్ రెడ్డి లను సాధారణంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. నేటి నుంచి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సభ్యులుగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల్లో ఉన్నటువంటి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుందన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రివర్గ సభ్యులకు నిన్నటి రోజున స్వయాన కలిసి ఒక బలహీన వర్గాల బిడ్డగా ఒక బీసీ బిడ్డగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క కులాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. కేవలం కాలేశ్వరం ప్రాజెక్టును కామదేనువుగా మార్చుకొని దోచుకోవడానికి ప్రయత్నించారు అని అన్నారు. కుంగిన కాలేశ్వరం గురించి కెసిఆర్ ఒక్క మాట కూడ మాట్లాడకపోవడాన్ని ప్రజలు గమనిచాలని కోరారు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలు,500 కే సిలిండర్, గృహా జ్యోతి కింద 200 వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలని చూసి ఓర్వలేకే, అధికారం కోల్పోయిన బాధలో బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్న తీరును ప్రజలు గమనించాలనీ రాబోపు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. మతాన్ని, సిబిఐ, ఈడి నీ నమ్ముకొని వస్తున్న, బిజేపి పార్టీ ఒకవైపు ఉంటే, మరోవైపు టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చుకొని తెలంగాణ పదాన్ని పక్కన పెట్టి తెలంగాణ ప్రజల నుండి పేగుబంధాన్ని తెంపుకున్న బీఆర్ఎస్ ను పక్కన పెట్టాలన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతు వర్గాలకు మేలు చేస్తున్నా కాంగ్రెస్ పార్టీనీ ఆదరించాలని ప్రజలకు, యువకులకు, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ జిల్లా కార్యదర్శి నాలుక సత్యం,యూత్ అధ్యక్షులు నాలుక వేణు, శ్రీకాంత్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



మొదటిపేజీ తరువాయి..

చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి పరీక్ష సన్నద్ధత అంశాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు అందించే సూచనలు పాటిస్తే తప్పనిసరిగా వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని అన్నారు. 10వ తరగతిలో విద్యార్థులు పాసయ్యే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం వేకప్ కాల్స్ చేయాలని, విద్యార్థులు ఉదయం రెండు గంటల పాటు చదువుకోవాలని, ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.10వ తరగతి విద్యార్థుల కోసం పాఠశాలలో సెలవు దినాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలతో కూడిన వర్క్ బుక్ లను విద్యార్థులకు పంపిణీ చేశామని, వాటిపై విద్యార్థులు సంపూర్ణ ప్రావీణ్యం కలిగి ఉండేలా ఉపాధ్యాయులు శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై చర్యలేవి

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకుంటారనే అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో తల్లిదండ్రులకు సైతం మైనర్ బాలులపై శ్రద్ధ లేదన్నట్లుగానే మండలంలో కనిపిస్తుంది.ఏ కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే మాత్రమేనని మైనర్లకి ట్రాఫిక్ నిబంధనలపై ఇటు తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు అన్నప్పటికీ ఏమరు పాటు లేని మైనర్ డ్రైవింగ్ వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి మృత్యువాత పడినప్పటికీ చర్యలు శూన్యంగానే మిగిలాయి.రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి, వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు సూచించాల్సిన బాధ్యత అధికారులకి ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుంది కాబట్టి పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు కలుగకముందే మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకునేల జిల్లా అధికారులు చొరవ చూపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**-తల్లిదండ్రులు అలర్ట్... తస్మాత్ జాగ్రత్త ..**

ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. దీనికి ముఖ్యకారణం చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్. కొద్దిరోజుల నుంచి విద్యార్థులు, మైనర్లు



బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం అని ప్రశ్నలు వేలువత్తుతున్నాయి. వారికి వాహనాలు ఎవరు ఇస్తున్నారు? వాహనాలు నడపడంలో అనుభవం ఉందా?.. రాత్రివేళల్లో బైకులు, కార్లు నడిపేప్పుడు మద్యం తాగుతున్నారా? అన్న అంశాలపై అధ్యయనం చేస్తున్నారు.మైనర్లకు తల్లిదండ్రులు, ప్రైవేటు సంస్థలు, మొబైల్‌యాప్‌ల ద్వారా బైకులు, కార్లు కిరాయికి వాహనాలు ఎక్కడ నుండి వస్తున్నాయని గుర్తించాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉంది.బైకులు, కార్లు నడుపుతున్న యువకులు, మైనర్లు కొంతమంది తల్లిదండ్రులతో పోట్లాడి ద్విచక్రవాహనాలను కొనాలంటూ ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులు కొనలేని స్థితిలో ఉంటే బలవత్ మరణానికి దారి తీసిన సంఘటనలు మండలంలో లేకపోలేదు. తాము కాలేజీకి బస్సులో వెళ్తున్నామని, స్నేహితులంతా బైకుల్లో వస్తుండటంతో తమ పరువు పోతోందని ఇంట్లో గోల పెడుతున్నట్లు ఓ సర్వేలో బైకులపై లైసెన్స్ లేకుండానే తిరిగినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం మైనర్ డ్రైవింగ్ పై శ్రద్ధ చూపకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తుంది. అలాంటివారు తొలిసారి పోలీసులకు పట్టుబడితే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులనూ జైలుకు పంపుతామంటు మైనర్ బాలులను వదిలేయడమే అలుసుగా తీసుకుంటున్నట్లు వినిపిస్తోంది.మైనర్ పిల్లల విషయంలో తల్లిదండ్రులు పట్టింపుగా లేకపోతే అనవసరంగా జైలుకెళ్లాల్సి వస్తుందని గుర్తు చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుంది.

**ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్య తప్పవు**

**-మైనర్ డ్రైవింగ్ లపైస్పెషల్ డ్రైవ్ ఉంటుంది**

**-మల్లాపూర్ ఎస్ ఐ పబ్బ కిరణ్ కుమార్**



మల్లాపూర్ మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మల్లాపూర్ మండల ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పోలీసులు ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని ఓబులాపూర్, గొర్రెపల్లి, రేగుంట, సాతారం, చిట్టాపూర్, నడికుడ, రాఘవపేట్, ముత్యంపేట గ్రామాలలో వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపే మైనర్ల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడంజరిగిందన్నారు .అంతే కాకుండా మైనర్లు ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించము అని ప్రతిజ్ఞ చేపిస్తామని వివరించారు. మహాశివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సౌండ్ పొల్యూషన్ కారణంగా రెండు ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగింది. మండల ప్రజలు మైనర్ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వారి ఫోటోలను పంపి సహకరించగలరని వారికి తగిన పద్ధతిలో శిక్షణ ఇచ్చి మార్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు జాప్యంగా ఉంచుతామన్నారు.

## మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-13 : మహిళలు తమకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. బుధవారం మంథని బాలికల పాఠశాల నందు జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ, బాలికల ఉన్నత చదువులకు ఆటంకం కలిగించే విధంగా, బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా




నేరమని అన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించే హక్కులపై వారు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్లు, బాల్య వివాహ నిరోధక చర్యలు, బాలికల ఉన్నత విద్యకు అందిస్తున్న కార్యక్రమాల గురించి ఆమె అవగాహన కల్పించారు.పిల్లల్లోని నైపుణ్యతను బయటకు తీసుకు రావడం కోసం మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ మంథని పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుమలత , మంథని ఎస్సై వెంకట కృష్ణ, షీ టీం ఎస్సై రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివాని, ఆశా వర్కర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



## నూకలమర్రి పాఠశాలకి 4 లక్షలు మంజూరు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఉపద్యాయుల కృతజ్ఞతలు**

వేములవాడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏళ్లుగా బాత్ రూంలు, పాఠశాల మరమ్మత్తులు కోసం ఎమ్మెల్యే అది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి విద్యార్థుల కోసం నూతన బాత్ రూంల నిర్మాణం, మరమ్మత్తుల కోసం 4 లక్షలు మంజూరు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యార్థుల భవిషత్ కోసం స్పందించి నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఉపద్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన ఎంపిటిసి బొడ్డు శంకరవ్వ, బొడ్డు రాములు, వకుళ భరణం శ్రీనివాస్, పాలకుర్తి పర్శరాములు, నాగుల మల్లయ్య గౌడ్, రోమాల దేవయ్య, పోతురి నర్సయ్యలకు ఉపాధ్యాయులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## భూ సేకరణ పనులు త్వరగా చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. గతంలో సేకరించవలసిన భూములతో పాటు కొత్తగా ప్రతిపాదించిన భూముల సేకరణ కూడా తొందరగా చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ మధుసూదన్, భూ కొలతల సహాయ సంచాలకులు వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.